జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 16 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 5

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్వో



## ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన మహనీయుడు

# సేవాలాల్ మహారాజ్

### రఘునాథపాలెం మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల



రఘునాథపాలెం :ప్రజా జ్యోతి

బంజారాలకు హిందూ ధర్మం బోధించిన సంత్ సేవాలాల్ గొప్ప సంఘ సంస్కర్తగా చరిత్రలో నిలిచారని మంత్రి తుమ్మల తెలిపారు. శనివారం రఘునాథపాలెంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ జంతు బలులు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరచి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనీ సంత్ సేవాలాల్ దారి చూపారని, నిష్ఠగా ఉండి జగదాంబ దేవి ఆశీస్సులు పొంది గిరిజన దేవుడుగా మారారని చరిత్ర బంజారాలకు హిందూ ధర్మం బోధించిన సంత్ సేవాలాల్ సంఘ సంస్కర్త మార్గదర్శిగా నిలిచారు. జంతు బలులు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచారు. జగధాంబ దేవి ఆశీస్సులు పొంది గిరిజన దేవుడు అయ్యారు. సంత్ సేవాలాల్ ఆశయాలు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అమలు చేస్తాంరఘునాథపాలెం మండలం గిరిజనులు ఉద్యాన పంటల సాగుకు చిరునామా గా మారాలి అని. వారి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజ కార్యక్రమాలు నిర్వహించి సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు.

మిగతా 2 లో..

### ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీలు కవిత, మధు లతో కలిసి సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి

# పుష్పాంజలి




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సంత్ సేవాలాల్ మహరాజ్ గిరిజనులకు ఆరాధ్య దైవమని, గొప్ప సంఘ సంస్కర్త అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా ఖమ్మం తెలంగాణ భవన్ లో శనివారం ఆయన చిత్రపటానికి

మిగతా 2 లో..

## ఖమ్మం జిల్లా కమ్మ మహాజన సంఘం నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ..



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా కమ్మ మహాజన సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ,ఉపాధక్షులు కర్ణాటి రమాదేవి,జనరల్ సెక్రెటరీ చావా రాము,జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు,ట్రెజరర్ తుళ్లూరి నిర్మల,ఈసీ మెంబర్స్ తుమ్మలపల్లి నాగేశ్వరావు,మోత్కూరు సత్యం,మేదరమెట్ల స్వరూప రాణి,నంబూరి ప్రసాద్,డాక్టర్ పోతేనేని భూమేశ్వర్,వాసిరెడ్డి శ్రీనివాసరావు,కోలేటి నవీన్ కోఆప్షన్ మెంబర్స్ తాళ్లూరి మురళి,నల్లమల ఆనంద్,బండి రవికుమార్ గార్లు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారిని కలిసి ధన్యవాదములు తెలియజేసారు.

# జనాభా ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

- -విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లకు మూడు వేర్వేరు బిల్లులను పెట్టాలి
- - కుల సర్వే పూర్తి స్థాయి నివేదికను అసెంబ్లీలో పెట్టాలి
- -డెడికేటెట్ కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలి
- -ఖమ్మంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- -అక్రమ కేసులకు తలొగ్గేదే లేదు.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం
- -కేసీఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికీ సాధ్యం కాదు
- -బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ ను ఖమ్మం జైలులో పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన



# జనాభా ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే... ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారు... ? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు. గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయటపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.

అక్రమ కేసులకు తలొగ్గేదే లేదు

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం

ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపించిన బీఆర్ఎస్ కార్యకర్త లక్కినేని సురేందర్ ను ఖమ్మం జైలులో శనివారం నాడు ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కేసిఆర్ ని, కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్నీ, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేది లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

# సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు ఎంతో అవసరం

## విద్యార్థుల్లో వైజ్ఞానిక పరిజ్ఞానాన్ని వెలికి తీసేందుకు సైన్స్ దోహదపడుతుంది

## మేధస్సు తో తయారుచేసిన స్టాళ్లను ప్రదర్శించిన విద్యార్థులు



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి :** ప్రపంచం టెక్నాలజీ రంగంలో ఎంతో వేగంతో ముందుకు వెళ్తుంటే విద్యార్థులు టెక్నాలజీని వాడుకొని ప్రతిభావంతులు కంటే అతి తొందరగా చెడు ప్రభావాలకు గురవుతున్నారని ఎస్ ఐ కూచిపూడి జగదీష్ అన్నారు. మానవ సమాజంలో ప్రస్తుతం మనిషి జీవన గమనం ఎంతో మారుతుందని టెక్నాలజీతో మంచి కంటే చెడు ఎక్కువ జరుగుతుందని ప్రపంచంలో ఎంతోమంది శాస్త్రవేత్తలు మనిషి అవసరాల కోసం ఎన్నో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తూ రానున్న రోజుల్లో మనతో జీవించిన మన కుటుంబ సభ్యులు గాని స్నేహితులు గాని మన ఆత్మీయులు కానీ మరణించినట్లయితే వారు నిత్యం మనతో గడిపేటట్లు అనుభవాలను తీసుకొచ్చేందుకు కృత్రిమ మేధాశక్తిని శాస్త్రవేత్తలు రూపొందిస్తున్నారని ఆయన అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ (ఎఐ) నూతన టెక్నాలజీని రూపొందిస్తున్నారని దీని ద్వారా మనిషి మరణానంతరం కూడా మనతో మనోభావాలు పంచుకునేటట్లు సృష్టిస్తున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం అని ఆయన తెలిపారు. మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలోని ఎవర్ షైన్ ప్రాథమిక పాఠశాలలో విజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఒకటి నుండి ఏడో తరగతి వరకు విద్యార్థులు ఎన్నో సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్న ప్రదర్శనలు నిర్వహించారు వాటిలో ముఖ్యంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక బతుకమ్మ పండుగ ఉట్టిబడేలా బతుకమ్మలు ప్రదర్శించగా తెలంగాణలో గిరిజన సాంప్రదాయం ఉట్టిపడేలా బంజారా వస్త్ర ప్రదర్శనతో చిన్నారులు ఆకట్టుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రదర్శించారు. వర్షపు నీటిని నిలువ ఉంచి భూగర్భ జలాలు పెరిగే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రైతులకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టులు విద్యుత్తు తయారీ సాంకేతిక యంత్ర! పరికరాలతో నూతన వ్యవసాయం వైద్యం, పోలీస్, ఆర్మీ, భారతీయ న్యాయ వ్యవస్థ, చంద్రయాన్ అంతరిక్ష ప్రయోగం లాంటి స్టాల్లను ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రపంచంతో భారతదేశం కూడా పోటీ పడుతున్నట్లు రకరకాల యంత్రాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ మేరి కుట్టి చెరియన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉస్సం రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్వో

**కల్లూరు ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):** కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయ్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని,వైద్య ఆరోగ్య శాఖ చేపడుతున్న అన్ని కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో వంద శాతం అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు.కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్, సూపర్వైజర్ రామారావు,చార్లెస్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీలు కవిత, మధు లతో కలిసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి

ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు బానోతు మదన్ లాల్,హరిప్రియ తదితర ప్రముఖులతో కలిసి పూలుజల్లి గిరిజనులకు చేసిన సేవల్ని కొనియాడారు.సమాజంలో నెలకొన్న చెడును,మూఢాచారాలను పారదోలేందుకు, ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు,సంస్కరించేందుకు సేవాలాల్ చేసిన కృషిని ఎంపీ రవిచంద్ర శ్లాఘించారు.గిరిజనులు, ఆదివాసీల ఉన్నతికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పలు సంక్షేమ పథకాలు చేపట్టి విజయవంతంగా అమలు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.ఖమ్మం పర్యటనలో భాగంగా తెలంగాణ భవన్ విచ్చేసిన ఎమ్మెల్సీ కవితకు టపాకాయలు కాల్చుతూ,తలపై బిందెలతో నృత్యం చేస్తూ మహిళలు,చప్పట్లు,కేరింతలతో పార్టీ శ్రేణులు,యువత ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు పుష్పగుచ్ఛమిచ్చి,శాలువాతో సత్కరించి కవితకు స్వాగతం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్,లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ),ఉప్పల వెంకట రమణ,బమ్మెర రామమూర్తి, పగడాల నాగరాజు, తోట రామారావు,గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నరేందర్, తక్కళ్లపల్లి అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు

# సంధ్యాను దీవించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**తల్లాడ, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాగం నరసింహారావు, విజయమ్మ దంపతుల కుమార్తె సంధ్య వివాహం 16వ తేదీన జరగనుంది. ఈ సందర్భంగా నూతన వధువుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి. గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, సిపిఎం పార్టీ నాయకులు పులి వెంకట నరసయ్య, సూదా హనుమంతు రావు, గోవిందు సురేష్, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా ఉన్నారు.



# ఖమ్మం స్థానిక బంజారా భవన్ లో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు






ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

శనివారం ఉదయం 9 గంటలకు తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను స్థానిక బంజారా భవన్లో ఘనంగానిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీను మాట్లాడుతూ సద్గురు శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారాలలో ఉన్న అపోహలు,మూఢ నమ్మకాలను నిర్మూలించి,బంజారా సంచార జీవన విధానంలో సంస్కరణలు తీసుకొచ్చి తండాల్లో నివాసం ఉండే విధంగా కృషి చేశారనితల్లిదండ్రులను, స్త్రీలను గౌరవించాలని , ప్రకృతిని మరియు వన్యప్రాణులను కాపాడాలని బోధించారని కనుకనే సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సాధువు, సామాజిక-మత సంస్కర్త .హింస పాపమని, మత్తు,ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారాలకు ఆదర్శపురుషుడయ్యారు. సేవలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని శాఖల బంజార ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా శాఖ తరుపున ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వీరన్న, ఉపాధ్యక్షులు రమేష్, ప్రచార కార్యదర్శి భుక్య శ్రీను,భీంజీ%ఎప్త్ర% రావు,మాళోత్ భాస్కర్, వీరన్న,పూజారి మత్రు నాయక్, మూడ్ రమేష్,సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ గారు, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు నెహ్రూ నాయక్, టీజీ టిటిఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జ జగ్గీలాల్ నాయక్, టీఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంగ్యా నాయక్, టి టి ఏ రాష్ట్ర అధ్యక్షుడు శోభనాయక్, టీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వీరభద్రం నాయక్,%ఒవర్ఘు% జిల్లా అధ్యక్షులు హెచ్ పి నాయక్, బిక్ష నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమ ప్రధాన కార్యదర్శి కలిసిన ఎమ్మెల్యే మట్టా.



సత్తుపల్లి ఫిబ్రవరి15 ప్రజా జ్యోతి.

తెలంగాణ సచివాలయంలో మైనారిటీ సంక్షేమ ప్రధాన కార్యదర్శి తాఫ్సిర్ ఇక్బాల్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని మైనారిటీ స్కూల్ డెవలప్మెంట్,మైనారిటీల సామాజిక,ఆర్థిక అభివృద్ధి, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం విద్యాపరమైన రాయితీలు కోసం నిధులు కేటాయించాలని ఆయనకు విన్నవించారు. ఎమ్మెల్యే చెప్పిన వినతిలను గ్రహించిన ఆయన సానుకూలంగా స్పందించారు.

# నేడు పదవ తరగతి ప్రతిభా పాటవ పరీక్ష

## ఖమ్మం సైన్స్ మ్యూజియంలో పరీక్ష ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష ఆదివారం జిల్లా సైన్స్ మ్యూజియం లో నిర్వహిస్తున్నట్లు, ప్రతిభా పాటవ పరీక్ష ను ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి ఇసోమశేఖరశర్మ ప్రారంభిస్తారని ట్రస్ట్ ఛైర్మన్ పరిశపుల్లయ్య తెలిపారు.

ఈనెల 12 న ఖమ్మం జిల్లా వ్యాపితంగా మండల స్థాయిలో ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన మొదటి ముగ్గురు ను జిల్లా స్థాయి కి ఎంపిక చేసామని, అలా ఎంపికైన అరవైమూడు మంది విద్యార్థులు జిల్లాలలోని 214 పాఠశాలల ప్రతినిధులు గా తమ ప్రతిభ ప్రదర్శించనున్నారని పుల్లయ్య చెప్పారు. జిల్లా సైన్స్ మ్యూజియం లో జరుగుతున్న ఈపరీక్షకు జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికాలయాల నుండి ముగ్గురు విద్యార్థినులు పాల్గొంటున్నారని ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పరీక్ష కు ఎంపికైన ప్రతి విద్యార్థికి పరీక్ష సామాగ్రి కిట్ తోపాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ బహుకరిస్తామని పుల్లయ్య చెప్పారు. జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఒక క్యాటగిరీగా, జిల్లాలోని 14 కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినులను ఒక క్యాటగిరీగా పరీక్ష నిర్వహిస్తున్నట్లు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలియజేసారు.

జిల్లాపరిషత్, ప్రభుత్వ పాఠశాలల క్యాటగిరి లో ప్రథమ స్థానం విజేతకు పదివేల రూపాయలు, ద్వితీయ స్థానం విజేతకు ఆరువేల రూపాయలు, మూడవ స్థానం విజేతకు నాలుగు వేల రూపాయలు నగదు బహుమతి తోపాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రము ఇస్తున్నామని పరిశపుల్లయ్య చెప్పారు.

కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినిలలో ప్రథమ స్థానం విజేతకు మూడువేల రూపాయల నగదు బహుమతి, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థినికి రెండు వేల రూపాయలు నగదు బహుమతి, తృతీయ స్థానం పొందిన విద్యార్థినికి వెయ్యి రూపాయలు నగదు బహుమతి తోపాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రము ఇస్తున్నామని ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలియజేసారు. అదేవిధంగా ఆరు సబ్జెక్టులకు టాపర్ గా నిలిచిన విద్యార్థులకు కూడా నగదు బహుమతులు ఉన్నాయని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య చెప్పారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి ఏకైక కుమారుడు వంశీకృష్ణ వివాహం ఖమ్మం నగరంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో శనివారం ఉదయం వైభవంగా జరిగింది. ఈ పెళ్లి వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొని వధూవరులైన వంశీకృష్ణ, సాయి తనుశ్రీలను ఆశీర్వదించారు. ఈ పెళ్లి వేడుకల్లో మంత్రి తో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బాల్సాని లక్ష్మీనారాయణ రమేష్ రెడ్డి కార్పొరేటర్లు కమర్తపు మురళి చామకూరి వెంకన్న, కాంగ్రెస్ నాయకులు మందడపు బ్రహ్మారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సైదుబాబు, తుపాకుల శ్రీను, కనతాల నరసింహారావు, తదితరులతోపాటు పలువురు ప్రముఖులు, చుట్టుపక్కల గ్రామాల నుండి ఎలగొండ స్వామి అభిమానులు, బంధువులు,ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి.

**మిర్చి నాఫైడ్ మార్క్ ఫైడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలి.**

**క్వింటాళ్ల మిర్చికి రూ .25వేలు మద్దతు ధర నిర్ణయించాలి.**

**ఈనెల 18న జరిగే ధర్నా ను జయప్రదం చేయండి.**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదిరేని రమేష్ డిమాండ్**




కూసుమంచి ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి


ఆరుగాలం శ్రమించి పంటను పండించిన రైతుకు శ్రమకు తగిన ఫలితం రాకపోగా, పంట పెట్టుబడులు కోసం తీసుకొచ్చిన అప్పులు తీరే పరిస్థితి లేదని, వెంటనే ప్రభుత్వాలు స్పందించి క్వీంటా మిర్చి కి రూ.25 వేలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పోచారం, ముత్యాల గూడెం గ్రామాలలో మిర్చి రైతుల పంట కల్లాల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎకరానికి ఎకరా మిర్చి పంట పండించడానికి సుమారు రూ.2.5 నుండి రూ .3.5 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని దీనికి తగ్గట్టుగా పంట కూడా దిగుబడి అంతంత గానే ఉందని, పండించిన మిర్చి పంటను గ్రామాలు నుండి ఖమ్మం మార్కెట్ కి తీసుకెళ్తే అక్కడ ధర లేక రైతులు తీవ్రమైన నష్టం జరుగుతుందని, దళారుల చేతులో పడి రైతులు తీవ్రమైన నష్టం జరుగుతుందని క్వింటాళ్ల రూ.10 నుంచి 12 వేలు ధర పలుకుతుందని, ఈ ధరతో మిర్చి రైతులకు అప్పులు కూడా తీర్చే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వమే మిర్చిని నా ఫైడ్ -మార్క్ ఫైడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, క్వింటాళ్ల మిర్చికి రూ .25వేలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఖమ్మం లో మిర్చి బోర్డ్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి రైతుల సమస్యల పరిష్కరించాలని పండించిన పంటకు సరియైన మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ.. ఈ నెల 18న ఖమ్మం మార్కెట్ వద్ద మహా ధర్నా ఉందని,అత్యధిక సంఖ్యలో రైతులు పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు మల్లెల హన్మంతరావు, చిట్టూరి వెంకన్న, నాయకులు అబ్బులు, రంగా ,చారి, ఉప్పయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, నరేష్, ఉడుగు వెంకన్న, బాబు, మహిళ రైతులు చిట్టూరి విజయలక్ష్మి, తాటికొండ నీలిమ, చిట్టూరి గీత, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలాయపాలెం మండలంలో వికటించిన ప్రేమ

**-జాగటి ప్రసాదరావు కుమారుడు ప్రదీప్ ఆత్మహత్య యత్నం**
**-పరిస్థితి విషమించటంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**
**-అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం మరో ఆస్పత్రికి తరలింపు**
**-ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం లోమరో ప్రేమ జంటను విడదీయటానికి తెరలేపిన ఇరు కుటుంబాల తల్లిదండ్రులు**
**-పట్టించుకోని పోలీసు అధికారులు**





**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి :** వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మండల కేంద్రంలో గల జాగటి ప్రసాదరావు కుమారుడు జాగటి ప్రదీప్, నూకతొట్టి జయ్ కుమార్ కుమార్తె అయిన నైసీ వీరిరువురు గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు, వీరి ఇరువురు గత నెల ఇంటి నుండి బయటికి వెళ్లి హిందూ సంప్రదాయ ప్రకారం గుడిలో వివాహం చేసుకోవడం జరిగింది అది గమనించిన అమ్మాయి తల్లిదండ్రులు జయకుమార్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు పెట్టడం జరిగింది. ఇది తెలుసుకున్న ప్రేమ జంట పెద్దలను ఆశ్రయించి పోలీస్ స్టేషన్కు వెళ్లడం జరిగింది అక్కడికి వెళ్లిన పెద్ద మనుషులు పెద్దల సమక్షంలో ఇద్దరికీ సంప్రదాయ బద్ధంగా వివాహం జరిపిస్తామని కొంత సమయం కావాలని అమ్మాయి తల్లిదండ్రులు కోరగా 20 రోజుల సమయాన్ని వెచ్చించారు 20 రోజుల తర్వాత సాంప్రదాయ బద్ధంగా రెండు కుటుంబాలు ఏకతాటిపైకి వచ్చి వివాహం జరిపిస్తామని ఒప్పందంపై పత్రాలు రాపించి అమ్మాయిని తమ ఇంటికి తీసుకెళ్లడం జరిగింది అప్పటినుండి అబ్బాయి తో కాంటాక్ట్ లేకుండా అమ్మాయిని వేరుగా చేయడం కొన్ని కొన్ని పరిణామాలు అబ్బాయిని కలిసి వేయడం జరిగింది. వారు అడిగిన 20 రోజుల గడువు ముగియడంతో అబ్బాయి తన తండ్రిని తీసుకొని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లగా మీరు సాంప్రదాయ బద్ధకంగా వివాహం చేసుకుంటామని కాయితాలు రాపించుకొని అమ్మాయిని, అబ్బాయిని ఇరువురు తల్లిదండ్రులు తీసుకెళ్లారు కాబట్టి మీరు మీ కుల సంప్రదాయ ప్రకారం మీ పెద్దమనుషుల దగ్గరనే ఇవి అట్టి విషయాన్ని తెలుసుకోండి అని చెప్పేసి చెప్పటంతో రెండు రోజులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన ప్రదీప్ మనస్థాపానికి గురై 14 వ తారీకు పక్క గ్రామమైనటువంటి పిండిపోలుకు వచ్చి అక్కడ సూసైడ్ అటెంప్ట్ చేసుకోవడం జరిగింది. మత్తుమాత్రులు మింగి సూసైడ్ చేసుకోవడం జరిగింది. అది గమనించిన ఎవరో సమాచారం ఇవ్వడంతో సదర్ వ్యక్తిని అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది ఇప్పుడు ప్రదీప్ పరిస్థితి విషమంగానే ఉంది ఏది ఏమైనా సదరు కుటుంబాల తల్లిదండ్రులు ఇద్దరు ఒక తాటిపై వచ్చి వారిద్దరికీ వివాహం జరిపించి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని ప్రదీప్ తండ్రి భావిద్వాగానికి గురై తమ బాధను వెల్లబుచ్చినారు మా బాబును మాకు కాకుండా చేసే ప్రయత్నం అమ్మాయి తల్లిదండ్రులు చేస్తున్నారని అమ్మాయిని వారి ఇంట్లో ఉంచకుండా వేరే గ్రామంలో పెట్టి మమ్ముల నాన ఇబ్బందులు గురిచేస్తున్నారని మేము సాధారణంగా వివాహం చేయుటకు సుముఖంగా ఉన్నామని అన్ని రకాలుగా అమ్మాయిని మా ఇష్ట పూర్తిగా మా ఇంటికి మా అబ్బాయికి చేసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని కానీ అమ్మాయి తల్లిదండ్రులు వారికి ఇష్టం లేనట్టుగా ప్రవర్తిస్తున్నారని ఈ విధంగా మమ్ముల కాగితాలు రాపిచ్చేసి స్టేషన్ పరిధిలో అందరి సమక్షంలో కాగితాలు రాపించి 20 రోజుల తర్వాత పెళ్లి జరిస్తామని అమ్మాయి తండ్రి మమ్ములను మా కుటుంబానికి తీరని అన్యాయం చేయాలని చూస్తున్నాడని ప్రదీప్ తల్లిదండ్రులు వాపోతున్నారు ఏదేమైనా గాని మరో ప్రేమ జంటకు చరమగీతం పాడేందుకు రెండు కుటుంబాల తల్లిదండ్రులు తమ తమ పంతాలను నెగ్గించుకునేందుకు రెండు జీవితాలను బలి తీసుకోబోతున్నారనేది వాస్తవంగా కనిపిస్తున్నది ఇప్పటికైనా గ్రామ పెద్దలైన, అమ్మాయి అబ్బాయి తల్లిదండ్రులైన, పోలీస్ డిపార్మెంట్ వారేనా వారికి తగిన న్యాయం చేయవలసిందిగా ఇక్కడ ప్రజలలో గుసగుసలు వినపడుతున్నాయి.

# ఒలింపియాడ్‌లో గ్లోబల్ రెయిన్ బో విద్యార్థుల ప్రభంజనం

**బహుమతులు ప్రదానం చేసిన కాకతీయ యూనివర్సిటీ విసి కే ప్రతాప్ రెడ్డి పాఠశాల యాజమాన్యానికి అభినందనలు**







**కూసుమంచి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి** కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో స్కూల్ ఒలింపియాడ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జిల్లా,రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఒక్కరు ఇద్దరు కాదు ఏకంగా 17 మంది విజయదుందుభి మోగించారు. సైన్స్, మ్యాథ్స్ పరీక్షలో ప్రతిభ కనబరిచారు. శనివారం వరంగల్ కాకాతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విసి కే ప్రతాప్ రెడ్డి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టణ విద్యార్థులతో పోటీ పడుతున్నారన్నారు. విద్యార్థులను ఆ విధంగా తర్ఫీదు నిచ్చిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఉజ్వల్ రెడ్డి ఐదవ తరగతి, విరాట్ ఐదో తరగతి, లీలార్ధన్ మూడవ తరగతి, లక్ష్మీ చైత్ర ఐదో తరగతి, కృష్ణ ఆదిత్య, భారీ వాసవి నాలుగో తరగతి, ఆరాధ్య ఆరో తరగతి, బిందు ఎనిమిదో తరగతి, ఎస్.కె ముహసిన్ కౌసర్ ఏడవ తరగతి, సాహితీ ఆరో తరగతి.. సైన్స్ లో ప్రతిభ చాటాడు. గణితంలో నిహారిక మూడో తరగతి, హారిక ఏడవ తరగతి, శరణ్య ఆరవ తరగతి, వాసవి దేవి ఎనిమిదో తరగతి, అక్షయ 9వ తరగతి, యశస్విని ఏడో తరగతి, హారిక నాలుగో తరగతి, విద్యార్థులంతా జిల్లా, రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహమ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ ఒలింపియాడ్‌లు విద్యార్థులను విమర్శనాత్మకంగా ఆలోచించేలా చేస్తాయన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాల పరిమితులకు మించి అన్వేషించడానికి ప్రోత్సహిస్తాయన్నారు. ఒలింపియాడ్ పరీక్షలలో విజయం సాధించడం వల్ల విద్యార్థి ఆత్మవిశ్వాసం గణనీయంగా పెరుగుతుందన్నారు. అవార్డులు, సర్టిఫికెట్లు అందించడంతో ఈ గుర్తింపు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి,కొత్త సవాళ్లను స్వీకరించడానికి ప్రోత్సహిస్తుందన్నారు. అభ్యాసం ,వ్యక్తిగత వృద్ధి పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందన్నారు. గణితం, సైన్స్ మరియు భాషలు వంటి అంశాలపై ఉత్సుకత , మక్కువను రేకెత్తిస్తాయన్నారు. సవాలుతో కూడిన సమస్యలను పరిష్కరించడంలో,కొత్త భావనలను కనుగొనడంలో ఉత్సాహం ఈ రంగాలపై జీవితాంతం ఆసక్తిని రేకెత్తిస్తుందన్నారు.

# ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్.ఆర్ కళాశాలలో రెండు రోజుల పాటు తెలంగాణ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో అర్థమెటిక్, రీజనింగ్,ఎనలైటికల్ స్కిల్స్, శిక్షణా కార్యక్రమం ముగిసినట్లు ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకీరుల్లా తెలిపారు.టాస్క్ ట్రైనర్ బి.భాస్కర్ ఆధ్వర్యంలో 70మంది తృతీయ సంవత్సర డిగ్రీ విద్యార్థులు శిక్షణా శిబిరంలో పాల్గొన్నారని కళాశాల టీ.ఎస్.కే.సి కోఆర్డినేటర్ ఎన్.మాధవి వెల్లడించారు.ఈకార్యక్రమంలో మెంటార్ ఈ.వేలాద్రి, అధ్యాపకులు డా.ఎం.వి.రమణ, పాల్గొన్నారు.

# టియుసిఐ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ




**కల్లూరు ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):** టియుసిఐ ఆధ్వర్యంలో హమాలీ సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్లను శనివారం కల్లూరులో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా టియుసిఐ నాయకులు మాల్యాద్రి కె.పుల్లారావు బి.సత్యం మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల హమాలి,మిల్ వర్కర్స్ యూనియన్ టీయుసిఐ(అనుబంధం) రాష్ట్ర 4 వ మహాసభ ఈ నెల 21న ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతాయని,సభకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు.ఈ కార్యక్రమంలో కే గోపి,జి కృష్ణ,కే అశోక్,ఈ వెంకటి,టి రాంబాబు,ఆర్ వెంకయ్య,శ్రీను,ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దారును సన్మానించిన అడపా అనిల్ చౌదరి..

**తల్లాడ, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సురేష్ కుమార్ ని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయ తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామంలోని రెవెన్యూ పరంగా ఉన్నటువంటి పలు సమస్యలను దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించారు. సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నూతనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు వెంకటయ్య, అడపా నాగేశ్వరరావు, వీరబాబు, పాల్గొన్నారు.



# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి డాక్టర్ శ్యాం కుమార్, డాక్టర్ నారాయణ మూర్తి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

బంజారాల ఆరాధ్యకుడు శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని డాక్టర్లు శ్యాం కుమార్ , నారాయణమూర్తి లు డిమాండ్ చేశారు. శనివారం వీరానరీమణుల ఆశయ సాధన సమితి కార్యాలయంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అతిథులుగా హాజరైన డాక్టర్ శ్యాం కుమార్ , డాక్టర్ నారాయణ మూర్తి లు ప్రసంగిస్తూ బంజారాల ఆరాధ్యకుడు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చడంతోపాటు బంజరాల భాష గోర్ బోలి ను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి , జనాభా దామాషాను అనుసరించి , రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించాలని పేర్కొన్నారు. బంజారాల అభివృద్ధి కోసం తల పెట్టే నిర్మాణాలకు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని నామకరణం చేయాలని కోరారు. తొలుత సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి , నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పెద్దపాక నాగభూషణం, శ్రీనివాస్లి నాయక్ ,షేక్



.నజీమా , జ్యోతి ,సంధ్య ,ప్రమీల ,కృష్ణవేణి, త్రివేణి ,సుశీల , కవిత ,జగదీష్, ఫక్రుద్దీన్ ,వీరన్న, లక్ష్మి, రజిని , వెన్నెల ,అనురాధ ,దేవి, రమ్య, చందు, సంధ్య , స్పందన , విజయ , రాజేష్ , ఝాన్సీ , ప్రమీల , రామ్మూర్తి నాయక్ , రవి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి..

## తాండ్ర వినోద రావును కలిసిన చల్లా నాగులు..



**తల్లాడ, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు, మండల నాయకులు రాయల రమేష్, పులి వెంకటేశ్వరరావు, అవుల వేణు, చౌడ నాగేశ్వరావు, కటికి నరసింహారావు, మంగరాయ రామకృష్ణ తదితరులు ఎన్నికల దృష్ట్యా బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావుని శనివారం ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అనంతరం చల్లా నాగులును ఆయన శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఇనుప మెట్లు ఏర్పాటు చేయాలి

## అదనపు కలెక్టర్‌కు వినతి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరంలోని జెడ్.పి. సెంటర్ వద్ద ఉన్న భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మహా విగ్రహం చుట్టూ ఇనుప మెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కు నందిగామ రాజ్ కుమార్ ప్రతినిధి బృందం శనివారం వినతి పత్రం అందజేశారు.

అంబేద్కర్ విగ్రహం ఎత్తుగా ఉన్న కారణంగా ప్రతి సంవత్సరం వారి యొక్క పుట్టిన రోజు, వర్ధంతి వేడుకల సమయంలో నివాళులు అర్పించడానికి విగ్రహానికి పూలమాలు వేయడానికి ప్రజాప్రతినిధులు , కుల సంఘాలు చాలా ఇబ్బంది పడుచున్నాయని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వెనుక భాగంలో ఇనుప మెట్లు ఏర్పాటు చేసినట్లయితే పూలమాలలు వేసేందుకు చాలా సౌకర్యంతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో %u=ా% యువజన విభాగం రాష్ట్ర నాయకులునందిగామ రాజ్ కుమార్, ఉపాసక బసవయ్య, ఎం ఆర్ పి ఎస్ మహిళా విభాగం నాయకురాలు దగ్గుపాటి రమాదేవి, బిసి సంఘం పెళ్లూరి విజయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సంస్కృతిక సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లారావు, అక్బర్,దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ ఖమ్మం జిల్లా చైర్మన్ షేక్ అబ్దుల్ రహిమాన్,జిల్లా వైస్ చైర్మన్



మామిడాల ఝాన్సీ, జిల్లా కన్వీనర్ దామల్ల జయ, జిల్లా ప్రచార కార్యదర్శి ఆకారపు కృష్ణవేణి, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దపాక విజయ్,నరేందర్, అంబేద్కర్ నాగరాజు,యస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీబహుజనులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేవసహాయంకు టీసీసీ సభ్యులు ఆర్థిక సాయం అందజేత..



**తల్లాడ, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి న్యూస్):**

గొల్లగూడెం గ్రామంలో పాస్టర్ దేవ సహాయంకి ఆర్థిక సాయం అందించిన తల్లాడ టిసిసి కమిటీ సభ్యులు. గత వారం రోజుల నుండి అనారోగ్య తో బాధపడుతున్న పాస్టర్ దేవ సహాయం తల్లాడ మండలంలో టిసిసి సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపకులు బి స ప్ సుదర్శన్, టీ సిసి రాష్ట్ర కోశాధికారి పాస్టర్ మేకల ప్రసాద్ రావు సహకారంతో సహాయాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్రదర్ కే ఇశ్రాయేలు గుంటి బాబు ఆనందరావు, కృష్ణ కృష్ణ క్రైస్తవులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను కలిసిన కేసీఆర్ వీరాభిమాని

## తన గుండెలపై కేసీఆర్ పచ్చబొట్టు

**తిరుమలయపాలెం, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :**



బీసీ రిజర్వేషన్ల సాధనకై శనివారం ఖమ్మంలోని సప్తపది ఫంక్షన్ హాల్లో అన్ని బీసీ కుల సంఘాలు నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు కొరకు ఖమ్మం జిల్లాకు వచ్చిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కేసీఆర్ వీరాభిమాని రామకృష్ణ ,మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీల రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం తెలంగాణ జాగృతి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంటి సుందర్ ఇంటికి వచ్చిన కవిత ను రామకృష్ణ కలిసి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. తన గుండెలపై కేసీఆర్ టాటూను చూసిన వారు హర్ష వ్యక్తం చేశారు. అనంతరం వారితో కలిసి ఫోటో దిగారు. తరువాత తెలంగాణ జాగృతి నాయకులతో వివిధ అంశాలపై చర్చించిన అనంతరం తిరిగి హైదరాబాద్ వారి నివాసానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా కాన్విర్ గట్టు కరుణ, జయ, జిల్లా స్పోక్స్ పర్శన్ గుంటేటి వసంతరావు , జిల్లా యూత్ నాయకులు వనం నాగేంద్ర కుమార్, ఆర్ ప్రసాద్, సాగర్ పాల్గొన్నారు.

# బిజెపి గిరిజన మోర్చ ఆద్వర్యంలో ఘనంగా సేవలాల్ జయంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని జిల్లా పార్టీ కార్యాలయంలో చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాడ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్,జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి,ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శులు జాటోత్ మోహన్, భట్టు రమేష్,వైరా అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు,జాటోతు మధు,భూక్య బాలాజీ,మహేందర్,హరిలాల్, ధనియాకుల వెంకట నారాయణ యాదవ్,రేఖ సత్యనారాయణ,రుద్రగాని మాధవ్,నాగరాజు,దీకొండ శ్యామ్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహా వేడుకల్లో మంత్రి తుమ్మల.

**సత్తుపల్లి ఫిబ్రవరి15 ప్రజా జ్యోతి.**

పట్టణానికి చెందిన బొంతు రవిచంద్ర లక్ష్మీ ప్రసన్న కుమార్తె సిరిచందన రాజీవ్ వారి వివాహము సిద్ధారం రోడ్ లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగింది. ఈ వివాహానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి, ఆశీర్వదించారు. ఆయన వెంట రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు, గాదే చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,మానుకోట ప్రసాద్, రఫీ,గంద్ర విజయ సారధి రెడ్డి, టోపీ శ్రీను, వినుకొండ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

